# చిన్న పరిశ్రమలు – పెద్ద కథలు

డాక్టర్ సోమరాజు సుశీల

రాత్రి పదకొండున్నర దాటింది. హాల్లో కూచుని రాజమండ్రి నుంచి మా సేల్స్ మేనేజరు అనబడే లక్ష్మీపతి ఫోన్ కోసం ఎదురు చూస్తున్నాను. అన్ని పత్రికలూ, పేపర్లూ చదవడం, అన్ని ఛానల్స్ సినిమాలూ చూడ్డం కూడా అయిపోయింది. కొద్దిగా నిద్దరొచ్చే లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇంక చేయడేమోలే పోయి పడుకుందాం అనుకుంటుంటే మోగింది.

"ఏవిటింత ఆలస్యం? డి.డి. తీశారా?"

"క్షమించాలి మేడమ్. ఇంత రాత్రి డిస్టర్బ్ చేస్తున్నా. మీరేదో ఫోన్ కోసం ఎదురు చూస్తున్నా రనుకుంటా. రెండు రింగుల్లో తీయక పోతే పెట్టేద్దా మనుకున్నా!"

"సుధాకర్! ఇంత రాత్రి వేళ ఏవిటి విశేషం? నిన్న మీ యూనిట్‌కి ఫోన్ చేస్తే ఢిల్లీ వెళ్లారన్నారు!"

"అవును. ఇప్పుడే వస్తున్నా. ఫ్లయిట్ రెండు గంటలు లేటు. ఎయిర్‌పోర్టునించే మాట్లాడుతున్నా. అనుకోకుండా ఎయిర్‌పోర్టులో మన కేంద్ర రాజ్య పరిశ్రమల మంత్రి గారితో పరిచయం అయింది. మన ఎస్టేటు గురించి చెప్తే ఆయన చాలా ఇంటరెస్ట్ చూపించారు. రేపూ ఎల్లుండీ మన సిటీలోనే ఉంటారట. ఎల్లుండి మనం ఉగాది వేడుకలు జరుపు కుంటున్నాం రమ్మని ఆహ్వానిస్తే ఆయన 11– 11.30 గంటల మధ్య మన ఎస్టేట్‌కి వస్తానన్నారు. అప్పుడొక అరగంట స్పేర్ చెయ్యగల మన్నారు. ఇటువంటి అవకాశం మనకి మళ్లీ మళ్లీ దొరకదు కదాని మనందరి తరవునా ఆయన్ని పిలిచేశా. ఆయన చాలా చిన్నాయన, బాగా చదువుకున్న వారు. చాలా ఉత్సాహంగా దేశానికేదో చెయ్యాలనే తపనతో ఉన్నారు. ఎలాగైనా మనందరం కలిసి సక్సెస్ చేయాలి. నాకుమీరే గుర్తుకి వచ్చారు. టైమెంతో లేదు. ప్లీజ్ మనకున్న సమస్యలుకొన్ని చెప్పవచ్చు వారికి."

"పొద్దున్నే ఎనిమిది కల్లా నేను మా యూనిట్ కొచ్చేస్తా. అక్కడ కూచుని ఫైనలైజ్ చేద్దాం" ఫోన్ పెట్టేశాను.

పూర్వంలో ఏవైనా పెళ్ళిళ్లూ పేరంటాలూ అయితే అన్నిట్లోనూ తగుదునమ్మా అని


## స్పాన్సర్డ్ చప్పట్లు

ముందుకొచ్చే ఆడవాళ్ళు కొందరు ఉండే వారుట. ఎక్కడ ఏ సందడి జరిగినా వీళ్ళు అరవ చాకిరీ చేసి వాళ్ళు హూనమై కొంపలకి చేరే వారన్న మాట. అలాంటి అంశ నాలోనూ ఎక్కడో ఉన్నట్టుంది. నన్ను కాస్త తెలిసున్న వాళ్లెవరైనా వాళ్లింట్లో తోరణం కట్టాల్సొస్తే ముందు నాకు ఫోన్ చేసేస్తారు. వంట వాడి నంబరు, బ్రాహ్మడి ఎడ్రసూ, సన్నాయివాడూ ... ఇలా మొత్తం. ఉత్త సలహా ఇద్దామని మొదలు పెట్టిన దాన్ని పూర్తిగా ఇన్‌వాల్వ్ అయిపోయి అలిసి పులుసు కూరై పోతాను. పెళ్ళిళ్లకే కాకుండా మీటింగులకీ, సెమినార్లకీ, వర్క్‌షాప్‌లకీ, ఎగ్జిబిషన్లకీ అన్నిటికీ పనికొచ్చే టైపు. ఇంక ఆ ఫంక్షను మా వాడలోనే అయినపుడు నాకు తప్పేదేముంది!

సుధాకర్‌ది మాకు రెండు యూనిట్లవతల. మాకన్నా 10, 15 ఏళ్ళ చిన్నవాడు. ఎవరిదో యూనిట్ సిక్ అయి అమ్మకానికి వస్తే తను టేకోవరు చేశాడు. మంచి కలిగిన కుంటుంబం లోంచి వచ్చాడు. ప్రపంచం పోకడలు బాగా తెలిసిన వాడు. చేతి కొచ్చిన ఒక్క అవకాశాన్ని కూడా జార విడువడు. అలాంటి వాడు దారిలో కనిపించిన మంత్రిగారిని వదులుతాడా! అందరితో స్నేహంగా వుంటూ స్వామి కార్యం స్వకార్యం కూడా చేసుకు రాగల సమర్థుడు. ప్రస్తుత సంవత్సరంలో మా అసోసియేషన్‌కి సెక్రటరీ.

ఇతను ఫరవాలేదు కానీ మా ఎస్టేటులో మా ఫ్రెండ్స్ అందరికీ మాత్రం అన్నిటి మీదా వైరాగ్యం వచ్చేసింది. వాళ్లు ఏం చెప్పినా వినరు. విన్నా నమ్మరు. చివరికి మన దేశానికి వాజ్‌పేయి ప్రధాన మంత్రి అంటే కూడా అనుమానంగా చూస్తారు. అంటే అన్ని దెబ్బలు తిన్నారన్న మాట. ఇలాంటి వాళ్లని పోగేసి ఉగాది వేడుక జరిపించడం అంటే మాటలా. రాక పోతే చంపుతా మనన్నా కూడా పదిమంది కన్నా పోగవరు. ఏ ఎంట్రప్రెన్యూయర్స్ అయితే జీవితంలో అందరికన్నా ఉత్సాహంగా, శక్తివంతంగా ఆశావహంగా ఉండాలని భావిస్తామో అటువంటి వాళ్లే నిరుత్సాహంగా నిస్తేజంగా అయోమయంగా తిరుగాడే ఈ వాడలో దేశం అంతా సుభిక్షంగా ఉంది, మాకు అందరికీ బోలెడు ఆర్డర్లు ఉన్నాయి, మేం అడక్కుండానే బాంకుల వాళ్లు డబ్బిచ్చేస్తున్నారు, కస్టమర్లు సరుకివ్వంగానే పేమెంటు ఇచ్చేస్తున్నారు, మాకేం బాధలు లేవు, మా దగ్గరి కెవ్వరూ ఇన్‌స్పెక్టర్లు రారు, మాకు కరెంటు ఫ్యూజులు పీకెయ్యరు, మమ్మల్నెవ్వరూ ఏ ఫేవర్లూ అడగరు అనే లాంటి మయసభ సృష్టించడం మాటలు కాదు. మామూలు రోజుల్లో మా వాడలోని రాజవీధి కన్నా ఆదివారం నాడు మా ఇంటి వీధి ఎక్కువగా సందడిగా ఉంటుంది.

అయినా నేనూ సుధాకరూ తెగించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రయత్నాలు చేశాం. మా అసోసియేషన్ ఎకౌంట్‌లో ఎనిమిది వందలున్నాయి. 100 మెంబర్లలో 38 మంది మాత్రమే ఏడాది చందా 100 రూపాయలు కట్టారు. కనీసం పదివేలన్నా లేకపోతే ఫంక్షను ఎలా అవుతుంది? పోనీ మా వాళ్ళ దగ్గర వసూలు చేద్దామంటే మొదటికే మోసం వస్తుంది. ఇలాంటి విషయాల్లో నా బుర్ర పాదరసం లాగా పని చేస్తుంది. ఏ మాట కామాట ఒప్పుకోవాలి మరి. మా ఎస్టేట్‌లో అందరి పరిస్థితీ అంత అధ్వాన్నంగా లేదు. వంద



యూనిట్లలో ఒక పదిహేను ఇరవై మంది దాకా 50–60 మంది పనివాళ్ళనీ, నాలుగైదు కార్లనీ మెయిన్‌టెయిన్ చేయగల స్థోమతలో ఉన్నారు. వందల కోట్ల మీద టర్నోవరు చేసే యూనిట్లు నాలుగయి దున్నాయి. వాళ్లు నిజంగానే గ్లోబల్ మార్కెట్లో పోటీ చేస్తూ మా పరువు నిలబెడుతున్నారు.

కేంద్ర మంత్రిగారి చేతుల మీద వాళ్లకి సన్మానం చేస్తామని ఫోన్లలో వాళ్ల పి.ఆర్.ఒ.లకి చెప్పాం. ఎంత గట్టి పి.ఆర్.ఒ.లు లేకపోతే అంత ఎంపైర్స్ నిర్మించ గలిగారు మరి! మేం నలుగురికీ ఫోన్ చేసి విషయం చెప్పి పావు గంటలో కన్‌ఫర్మ్ చేసుకున్నాం. నలుగురిలో ఇద్దరు రావడం కుదరదు. వేరే ఎపాయిం ట్‌మెంట్స్ వున్నాయని చెప్పి చెరో వేయి రూపాయలకి చెక్కులు పంపించారు, విత్ ఆల్ గుడ్ విషెస్. ఇంకొకాయన పి.ఆర్.ఒ. చెప్పారు– వాళ్ళ ఎం.డి. గారు ఏ సన్మానా లకీ అంగీకరించరు కాబట్టి క్షమించ మన్నారు.

ఇంక పై అందరిలోకీ పెద్ద ఎంట్రప్రెన్యూ యర్ బోసుబాబు గారున్నారు. ఆయన కాల్ కూడా తేలిపోతే అప్పుడు మిగతా ప్రయత్నాలు చేద్దామనుకున్నాం.

తొమ్మిదిన్నర కల్లా బోసుబాబు గారే స్వయంగా ఫోన్ చేశారు.


"సుశీల గారూ! కులాసానా? డాక్టరు గారెలా వున్నారు?"

"అంతా బాగున్నాం. చౌదరిగారు విషయం చెప్పారా?"

"అందుకే నేను చేస్తున్నా. ఏంలేదు. మా ఫ్యాక్టరీ విస్తరణ కోసం పటం చెరువులో 25 ఎకరాలు తీసుకున్నాం కదా. నిరుడు భూమి పూజకి కూడా వచ్చారు మీరు. ఎలాగూ పెద్ద వాళ్లు మన ఎస్టేట్‌కే వస్తున్నారు కదా! చతుర్వేది గారి చేతుల మీదుగా మా కొత్త యూనిట్ ఆవిష్కరణ చేయిస్తే ఎలా ఉంటుం దని ఐడియా వచ్చింది. మీరేమంటారు?"

"దానికేం! బాగానే ఉంటుంది. కానీ పటం చెరువు వెళ్లి రావాలంటే చాలా టైము పట్టదూ! అంత త్వరగా మిషనరీ ఎరక్ట్ అయి పోయిందా?"

"అబ్బే. అంతదాకా వెళ్లక్కర లేదు. మా దగ్గర మొత్తం యూనిట్ మాడ్యూల్ వుంది. స్టేజ్ దగ్గరగా పెట్టుంచుతాం. ఆయన వచ్చి జ్యోతి వెలిగిస్తే చాలు. సమయా భావం వల్ల అలా చేయచ్చు. తప్పలేదు. మీరుగానీ సరే నంటే మేము ఓ గంటలో ఇన్విటేషన్స్ వేయించి అందరికీ డిస్ట్రిబ్యూట్ చేస్తాం. మీరు కూడా ఎసోసియేషన్ తరపున కార్డు సైక్లో స్టైల్ చేయించిస్తే మా కుర్రాళ్లు ఇచ్చేస్తారు. ఇంక మొమెంటోలూ, మిగతా ఎరేంజ్ మెంట్సు చౌదరిగారికి చెప్తాను. మాకు 10 నిమిషాల కన్నా అక్కరలేదు. మీరూ సుధాకర్ గారూ మన ఫ్రెండ్సందరినీ పిలవండి. నేను రెండు మూడు బాంకుల సి.జి.ఎమ్.లతో మాట్లాడి ఆ ఏర్పాటు మీదుంటాను. ప్రోగ్రామయ్యాక లంచ్




పెట్టుకుందాం. మీ ఇన్విటేషన్‌లో కూడా లంచ్ 12.30కని రాయండి. "

"సరే! అలాగే కానిద్దాం."

ఇంక నాకూ సుధాకర్‌కీ పట్ట పగ్గాల్లేవు. పరమానంద భరితులమయి పోయాం. అదృష్ట మంటే ఇలా వుండాలి. ఓ షామియానా ఖర్చు లేదు. ఫొటోల ఖర్చు లేదు. టీ ఖర్చయినా లేదు. పై పెచ్చు ఇంత గ్రాండ్‌గా ఉగాది సెలబ్రేట్ చేశామన్న పేరు వస్తుంది. 'ఐదు నిమిషాలయ్యాక చౌదరిగారు ఫోన్ చేసి మా ప్రెసిడెంట్ గారి పేరూ ఆఫీసు బేరర్స్ పేర్లూ అడిగి తెలుసుకున్నారు. ఇంకో గంట కల్లా మేం ఒక వంద కాపీలు ఇన్విటేషన్లు వేయించి ముప్పయ్యో నలభయ్యో చౌదరిగారి కిచ్చి వచ్చాం. మిగిలినవి మా ఫ్రెండ్సుకి ఇచ్చి బతిమాలీ బామాలీ రమ్మని ఒప్పించే టప్పటికి సాయంత్రం అయింది. అయినా మాకు పెద్ద పనులేం వునాయి? అన్నీ చౌదరిగారి కప్పజె ప్పేశాం గా. లోకల్ బాంకు మేనేజర్లకీ వాళ్ల తండ్రులకీ, తాతలకీ కూడా ఆహ్వానాలందించి సగం మంది చేత తప్పక వస్తామని పించుకుని వచ్చేశాం. ఇంకొకసారి చతుర్వేది గారి పి.ఎ.తో మాట్లాడి ఆయన ప్రోగ్రాం కన్ఫర్మ్ చేసుకున్నాం.

అన్నీ బాగానే వున్నాయి. కానీ ఇంత వరకూ మా ఏసోసియేషను ప్రెసిడెంట్‌గారి దగ్గరకు వెళ్లనే లేదు. ఆయన మా అందరికన్నా సీని యర్. మా ఎస్టేట్‌లో మొట్టమొదట యూనిట్ పెట్టినాయన. చాలా చాలా పెద్ద మనిషి. మేం ఐ.ఐ.ఎస్.సి.లో వున్నప్పుడే అక్కడ మాకన్నా చాలా సీనియర్ సైంటిస్ట్‌గా వుండే వారు. ఆయనతో ఎప్పుడూ తక్కువ మాట్లాడాలి. అందుకని ఆయనకి ముందు ఫోన్ చేసి వీలు కనుక్కొని వెళ్లి జాగ్రత్తగా విషయం చెప్పాం. ఆయనని మన సాధక బాధకాల గురించి మాట్లాడమని అడిగాం. చివరగా ఇలా బోసుబాబుగారు వాళ్ల కొత్త యూనిట్‌కి జ్యోతి వెలిగించే కార్యక్రమం కూడా కేంద్రమంత్రి గారిచే చేయిస్తా నన్నారనీ, మొత్తం ఖర్చులన్నీ చూసుకుంటా మన్నారనీ చెప్పాం.

ఒక రెండు నిమిషాలేం ఆయన మాట్లాడ లేదు. నెమ్మదిగా అన్నారు. "అందరం తలా వెయ్యి వేసుకుంటే సరిపోయేదిగా. వారి నొక్క రినీ ఎందుకు ఇబ్బంది పెట్టడం."– ఒకళ్ళ మొఖా లొకళ్లం చూసుకుని మాట్లాడ కుండా వచ్చేశాం తేలు కుట్టిన దొంగల్లాగా. నిజమేగా వెయ్యి రూపాయ లివ్వలేని పరిస్థితుల్లో లేంగా మరి!

నేను పొద్దున్నే పులిహోర, పాయసం చేసి బల్ల మీద పెట్టేయడంతో మా ఇంట్లో చప్పుడు లేకుండానే ప్రమాధి ప్రవేశించింది. ఏ పండ క్కైనా మా ఇంట్లో అదే స్టాండర్డు సెలబ్రేషను. మా ఆయన పుణ్యమా అని మా ఇంట్లో తెల్లారే టప్పటికి ఆరు పేపర్లు వాల్తాయి. ఊరికే పేజీలు తిప్పతుంటే ఒక పేపరు ఆఖరు పేజీ సగానికి పెద్ద ఎడ్వర్టైజ్‌మెంట్ కనబడింది. పైన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఫొటో, పక్కన కేంద్ర మంత్రి గారి ఫొటో, కింద ఎడం చేతి పక్క రాష్ట్ర పరిశ్రమల మంత్రి గారిదీ, కుడి పక్కన బోసుబాబు గారిదీ మధ్యలో వారి యూని ట్‌దీ ఫొటోలు. పదకొండున్నరకు కేంద్రమంత్రి స్వహస్తాలతో జ్యోతి ప్రజ్వలనం అనీ, రాష్ట్ర ప్రగతిలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్న సురేఖా వారి సంస్థ నూతన ప్రాజెక్టు – రాష్ట్రాని కిచ్చే ఉగాది కానుక అనీ వగైరా వగైరా తీరులో పద జాలాలు. పొద్దున్నే తీపి తినేటప్పటికి కడుపులో తిప్పినట్లయింది. నా జీవితంలో అదే మొదటిసారేమో. కూచున్న చోటనుంచి కదలకుండా ఆరు పేపర్లూ తిప్పాను. ఐదింటిలో అదే కథ పడింది. ఇంతలోకీ ఫోన్ మోగింది.

"పేపరు చూశారా? మన ప్రోగ్రాం వీళ్లిలా టేకోవరు చేశారేమిటీ! గురువుగారికెలా చెప్పడం?"

"టేకోవరేమిటీ? మెర్జరనండి సుధా కర్! మనం వెళ్లి నిష్పూచీగా ఫంక్షనెంజాయ్ చేద్దాం. ఇందులో మనకి పోయిందేముంది? ఎలాగూ గురువుగారు అడగాల్సినవి అడుగు తారు. హుందాగా మనం ఇలా చేయాలనే భావించినట్లు ప్రవర్తిద్దాం. వేరేగా అనుకుంటే మనకే బాధ."

ఒక్కరాత్రిలో మా ఎస్టేట్ రూపు రేఖలే మారి పోయాయి. చౌరస్తా నుంచి మా ఎస్టేట్‌దాకా మంత్రివర్యు లందరినీ సురేఖా వారి బ్యానర్లు ఆహ్వానిస్తున్నాయి. పాపం మా ఆసోసియేషను బ్యానరు పేద ముత్తైదువు లాగా ఓ పక్కన వేలాడుతోంది. కొత్తవి రాయించమంటే విని పించుకోడు సుధాకరు. స్టేజీ మీద చక్కటి టేబిల్సు కుర్చీలు పూల కూజాలు మినరల్ వాటరు సీసాలూ మాంచి క్లాసుగా ఉంది. స్టేజీ మీద బల్లకి కుడి పక్కగా కొంచెం అవతల చిన్న టేబిల్ మీద సురేఖా వాళ్ల కొత్త యూనిట్



## రొటీన్ తరహా కాదు

లిరిల్ తాజాదనంలా నవ్వితే సొట్టలు పడే బుగ్గలతో ఉల్లాసంగా కనిపించే ప్రీతీజింటాకు క్వాలిటీ, క్వాంటిటీ ముఖ్యంగానీ రొటీన్ తరహా పాత్రలు కాదుట కావలసింది. సినిమాల్లో నటించమని రోజుకు పదికి పైగా ఆఫర్లు వస్తున్నా కొట్టిపారేస్తోందట.

లైట్లతో సహా మెరిసి పోతోంది. ఎదురుగా పేద్ద వెండి దీపం నిలబెట్టి వుంది. అంతా మావిడి తోరణాలు. ఒక పక్కగా సన్నాయి వాళ్లూ వేద పండితులూ నిలబడ్డారు. మాకయితే పరాయి వాళ్ల ఫంక్షనుకెళ్లి నట్లుంది. చౌదరి గారు రాత్రంతా అక్కడే వున్నారుట.

పావుగంటలో వచ్చేస్తారని వాళ్ల యూనిట్‌లో పనిచేసే అమ్మాయిలు చెప్పారు. అందరూ పచ్చ రంగు పట్టు చీరలు కట్టుకుని వడ్డాణాలూ జడ కుప్పెలూ పెట్టుకుని ఉగాది లక్ష్ముల్లా మెరిసి పోతున్నారు. పోనీలే! ఎవరిందులో లాభపడి తేనేం! ఇన్నాళ్టికి మన ఎస్టేట్‌లో కూడా ఒక తోరణం కట్టారు కదా! ఎప్పుడూ లాకౌవుట్‌లూ, దిగుళ్ళూ, నోటీసులూ, అప్పలాళ్ళూ వేలాలూ అయిన జీవితంలో ఇది నిజంగా పరవడిగా తోచింది.

మొదట్లో ఆయనలా చేశారు చూశారా అనిపించినా పోన్లే మన వాడే కదా అని సర్దుకుపోయి ఆ వేడుకలో కలిసి పోయాం. ఈగో ఒకటి పక్కన పెట్టేస్తే అంతా వచ్చగానే ఉంటుందిగా మరి!


కాసేపటికల్లా చౌదరిగారు మంచి బ్రౌన్ కలర్ సూట్‌లో దిగారు. "ఎలా వున్నాయి మేడం. మన ఏర్పాట్లు? నేను రాత్రంతా ఇక్కడే. పారె ళ్ళారు రవీంద్రభారతికి. చతుర్వేదిగారు కూడా అక్కడి నుంచే వస్తారట. నిన్న సాయంత్రం మేం ఇద్దరం వెళ్లి మా తరుపున కూడా ఆహ్వా నించి వచ్చాం. చాలా బాగా మాట్లాడారు. వారిని పిలుచు కొచ్చేందుకు మీరు వెళ్ళక్కర లేదు. సార్, వారబ్బాయి తీసుకొచ్చేస్తారు."

అమ్మయ్య! ఇంక మనకా పని కూడా మిగల్చ లేదనుకుని నేనూ సుధాకరూ మూడో వరసలో మా ఫ్రెండ్సుతో కూచుని బాతా ఖానీ మొదలు పెట్టాం. వాళ్లందరూ సన్నాట పట్టించడం మొదలు పెట్టారు.

"ఏమిటి డాక్టరు గారూ. ఏదో పెద్ద ఫారిన్ కొలాబరేషన్‌కి ట్రై చేస్తున్నారటగా!"– సుధాకర్ అంటున్నాడు. "అందుకే ఢిల్లీ నుంచి మంత్రిగా రిని పిలిపించారట"– ఏమన్నా పట్టించుకోనని వాళ్ళకి చాలా నమ్మకం.

"మన హయాంలో ఎంత మంది మంత్రుల్ని చూడలేదు గనక. ఈ జన్మకీ అదృష్టం చాల్లెండి. ఈ యూనిట్టే మాత్రంగా నడిస్తే జన్మ ధన్య మయిందను కుంటాను. నేనూ మీలాగే ఏదో వేడుక చూద్దామని వచ్చిన దాన్నే!"

పావు తక్కువ పదకొండయే సరికి షామి




యానాలు నిండ సాగాయి. వచ్చిన వాళ్ళకి వచ్చి నట్లుగానే రస్నా లిస్తున్నారు ఉగాది లక్ష్ములు. మా వాడ పరిసరాల్లో మా కోసం నియోగించిన బాంకు మేనేజర్లంతా వాళ్ల స్టాఫ్‌తో సహా వచ్చి వాళ్ల పెద్దల కోసం ఎదురు చూడసా గారు. అన్ని బాంకుల బేనర్లూ ఎక్కడో అక్కడ తగిలించేశారు. ఇంతలోకీ మా ఎసోసియేషన్ ప్రెసిడెంట్ గారొచ్చారు చడీ చప్పుడు లేకుండా.

"ఏం సుధాకర్! నేను స్వాగతోపన్యాసం చెప్పాలా? వోట్ ఆఫ్ థాంక్స్ చెప్పాలా? ఇంతకీ ఆ వచ్చే వాళ్ల పేర్లూ డిజిగ్నేషన్లూ రాసివ్వు" అని. వెంటనే అన్నీ వున్న కాయితం ఆయన చేతి కిచ్చి అతను చెప్పాడు– "మీరు అన్నీ వివరంగా మాట్లాడండి. నేను వోట్ ఆఫ్





థాంక్స్ చెప్తాను."

సర్లెమ్మని అక్కడే కూచుని మాతో పిచ్చాపాటీ మొదలెట్టారు.

రాజులు పోయినా రాజ వీధులున్నాయి. రాచ రికాలున్నాయి. సంప్రదాయాలున్నాయి. అంత స్థులున్నాయి. పద్ధతులున్నాయి. అన్నీ అలాగే వున్నాయి సుమా అన్నట్లు పోలీసులూ పైలట్ కార్లూ ముందు రాగా వరుసగా ఐదారు కార్లొచ్చి ఆగాయి. హడావిడిగా డ్రైవర్లు దిగి కారు తలుపు తీయగా ఒక్కొక్కళ్ళే దిగి వేదిక వైపు రాసాగారు. భూనభోంతరాలు దద్దరిల్లే టట్లు సన్నాయి వాళ్లు వాయిద్యం మొదలు పెట్టారు. ఆ తాగుతున్న రస్నా పక్కనే పడేసి ఏదో మొదలు పెట్టారు. దాన్నే మంటారో నాకు తెలియదు మరి. ఇంతట్లోకీ మా సిటీలో ఏ ప్రోగ్రామయినా పౌరోహిత్యం చేసే వకుళాదేవి కంఠం వినిపించ సాగింది.

"స్వాగతం! సుస్వాగతం! నూతన సంవత్స రాన్ని మా ఆవరణ లోకి తెచ్చిన మన కేంద్ర పరిశ్రమల మంత్రి చతుర్వేది గారికీ, మన రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా చేసే ప్రయ త్నంలో అలుపు సొలుపెరుగకుండా అహర హమూ శ్రమించే మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి కుడి భుజమైన మన పరి శ్రమల మంత్రి గారికీ, ఇక్కడ మీ కోసం వేచియున్న పత్రికులంతా స్వాగతం పలుకుతు న్నారు. ఈ రోజు మా కందరికీ ఎంతో సుదినం. ఒక కొత్త ఉగాది. మాననీయ మంత్రి వర్యు లందరూ వచ్చి ఒక పారిశ్రామిక వాడలో ఉగాది వేడుకలు జరుపు కోవడమే వారి అకుంఠిత దీక్షకీ కర్తవ్య పరాయణత్వానికీ నిదర్శనం. ఖండ ఖండాంతరాల వాణిజ్య వీధులలో భారత దేశపు




త్రివర్ణ పతాకాన్ని ఎగర వేస్తున్న సురేఖా లిమిటెడ్ వారి నూతన ప్రాజెక్టుకి నాంది పలికి మనందరినీ పలకరించడానికి విచ్చేసిన పెద్దలకీ మా ధన్యవాదాలు."

ఇలా చెప్పిన మాట చెప్పకుండా పొగిడిన పొగడ్త పొగడకుండా మాలాంటి నిరక్షర కుక్షు లకి అర్థం కాని భాషలో ఆవిడ ఆహ్వానాలు అనర్గళంగా సాగిపోతూనే వున్నాయి. అందరూ వీనుల విందుగా వింటున్నారు. మరి పూర్వం అయితే ఏకంగా వంది మాగధులకి ఒక విభా గమే ఉండేదికదా రాజులకి రోజూ ధైర్యం నూరి పోసేందుకు! ఇంతలోకే వేదిక మీద కుర్చీలు నాలుగు కాస్తా పన్నెండయ్యాయి. బోసుబాబు గారు రాష్ట్ర కేంద్ర మంత్రుల మధ్య శ్రీదేవి భూదేవిల మధ్య విష్ణుమూర్తిలా విరాజిల్లు తున్నారు. ఎందుకైనా మంచిదను కున్నారో ఏమో. మా ప్రెసిడెంటు గారినీ నన్నూ సుధాకర్‌నీ పిలిచి పరిచయం కూడా చేశారు. చతుర్వేది గారు నవ్వుతూ సుధాకర్‌ని 'మిమ్మల్ని ఎయిర్ పోర్ట్‌లో కలిశాను కదా' అని పలకరించారు. ఆ భాగ్యానికే మేం తబ్బిబ్బయి పోయి మళ్లీ వెళ్లి మా ఫ్రెండ్స్‌తో కూర్చున్నాం. రెండు సార్లు పిలిచాక మా ప్రెసిడెంటు గారు స్టేజ్ ఎక్కి రెండో వరసలో కూచున్నారు.

ఇంక వకుళమ్మ తల్లి మైకు పట్టుకుని సురేఖా వారి జీవిత చరిత్రంతా చదివి మంత్రి గారిని జ్యోతి ప్రజ్వలించమని ప్రార్థించింది. తరువాత బోసుబాబు గారిని మంత్రి వర్యులకీ మిగతా పెద్దలకీ ఫ్లోరల్ ట్రిబ్యూట్స్ ఇమ్మని ప్రార్థిం చింది. ఆ తరువాత అందరికీ పేరు పేరునా మొమెంటో లిమ్మని ప్రార్థించింది. ఇలా ప్రార్థించగా ప్రార్థించగా అర్థించగా అర్థించగా వారి కొత్త ఫ్యాక్టరీ ఉద్ఘాటనా కార్యక్రమం పూర్తి అయింది. ఇంక ఉపన్యాసాల పర్వం మొదలయింది.

బోసుబాబుగారు పాపం పెద్ద వక్త కాదు. రాసుకొచ్చింది చదివేశారు. వాళ్ల ఉత్పత్తులు ప్రస్తుతం ఏయే దేశాల్లో విరివిగా అమ్ముకం అవుతున్నాయో ఇంకా ఎంతగా చేయదల్చు కున్నారో అన్నీ చెప్పారు. ఆ తర్వాత రెండు మూడు బాంకుల పెద్ద సార్ వాళ్లు వాళ్ల సెక్ర టరీలు రాసిచ్చిన ఉపన్యాసాలు చదివారు. దేశ పురోభివృద్ధికి ఎన్నెన్ని రుణాలు మంజూరు చేస్తున్నారో ఎన్నెన్ని పరిశ్రమలు వాళ్ల కృషి ద్వారా వెలుగులోకి వస్తున్నాయో గణాంకాలు చెప్పారు. విజయవంతం అయిన వన్నీ వాళ్ల ప్రతిభ వల్ల అయినట్లు లెక్కలు చెప్పకుని, కాని వాటి బాధ్యతని యాజమాన్య లోపం, నిధుల దుర్వినియోగం వంటి కారణాలకి వదిలేశారు. అయినప్పటికీ' అటువంటి నష్టాలు భరిస్తూ దేశం కోసం సేవలందిస్తున్నా మన్నారు. అటూ ఇటూగా వాళ్లు చెప్పేది ఒకటే. ఈ సేవ అనే మాట విని విని ఎంత వినుగొచ్చేసిందో! మన బతుకు తెరువు కోసమో, మరోటి కోసమో మన పనులు మనం చేసుకుంటున్నప్పుడు ఈ సేవ గోలేవిటి? డబ్బిచ్చేవాండే మందులిచ్చని వైద్యులు మానవ సేవ గురించీ, లక్షలుచ్చుకుని నటించే నటులు కళాసేవ గురించీ, వడ్డీలుచ్చు కుని అప్పిచ్చే బాంకులు సంఘ సేవ గురించీ, కాన్వెంట్లు పెట్టి రూపాయలు దండుకునే వాళ్లు విద్యా రంగ సేవ గురించీ, అధికారా న్నాశించి రాజకీయాల్లో పని చేసే ప్రముఖులు దేశ సేవ గురించీ మాట్లాడితే వినడానికి విడ్డూ రంగా ఉండదూ! అది మా వృత్తి ధర్మం, ఉద్యోగ ధర్మమనీ ఒప్ప కోరేం. ఇంకా దేవుడే నయం. డబ్బుచ్చుకుని పొందే పూజలన్నిటికీ ఆర్జిత సేవలు సుమా అని ఒప్పుకుంటాడు నిజాయితీగా! అయినా అంత పెద్ద బాంకాఫీ సర్లు మాకు సేవలు చేస్తున్నారని తల్చుకుని పులకరించి పోయాం.

ఇలా అందరూ మాట్లాడింది వింటుండగా వింటుండగా రాష్ట్ర మంత్రిగారి వంతు వచ్చింది. కాలం మారింది కాబట్టి అన్నీ ప్రభుత్వాలు చేయాలని ఎదురు చూడకుండా పారిశ్రామిక వేత్తలే విదేశాలలో పర్యటించి రాష్ట్రానికి పెట్టు బడులు తెచ్చి రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పడా లన్నారు. బీదా బిక్కీ, సన్నకారు, చిన్నకారు పరిశ్రమలకూ, మహిళలకూ అనేక పథకాలు తెస్తున్నామనీ, మహిళలకు ఎన్నో రాయితీలతో ప్రత్యేకంగా పథకాలు తయారు చేస్తున్నామనీ చెప్పారు. యువకులకు లక్ష రూపాయల పెట్టు బడి లోపు పరిశ్రమలు పడిపేందుకు రుణ సహాయ మందిస్తున్నా మన్నారు.

అయినా ఒక్కసారి బస్సులో అబిడ్సు వెళ్లి వస్తే 15 రూపాయలూ, ఆటోలో వెళ్లి వస్తే 100 రూపాయలూ అయ్యే ఈ రోజుల్లో లక్ష రూపాయల పెట్టుబడితో చేసే దాన్ని పరిశ్ర మంటారా? శ్రమంటారా? లక్ష రూపాయలతో పరిశ్రమ పెట్టి, నడిపి వస్తువు తయారు చేసి అమ్మి డబ్బు వసూలు చేసి వడ్డీలు కట్టి తాను బతికి కుటుంబాన్ని బతికించుకుని ఇంకో నలు గురికి ఉపాధి కలిగించ మనడం జోక్ కాకపోతే మరేమిటి?

చివరగా ఆయన సురేఖా వారి కృషిని అభి నందించి వారికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అన్ని వేళలా వుంటుందని అభయ మిచ్చి మైకు కేంద్ర మంత్రి గారికిచ్చారు. ఇంక కాసెట్ 'బి' సైడు వినిపించింది.


దేశ ప్రగతి అంతా చిన్న పరిశ్రమ మీదే ఆధారపడి వుందనీ, వారే దేశ ఆర్థిక ప్రగతికి వెన్నెముకలనీ, నిరుద్యోగ సమస్యని తీర్చ గలిగింది చిన్న పరిశ్రమలే ననీ, కాబట్టి ఇంకా ధైర్యంగా ముందుకు వచ్చి పరిశ్రమలు కొత్త కొత్తవి పెట్టాలనీ, విదేశీ మార్కెట్లలో నిలబడ గల వస్తువులు చవకలో తయారు చేయాలనీ, కొత్త కొత్త టెక్నాలజీలను ఉపయోగించుకోవా లనీ (అంటే కంప్యూటరని వారి ఉద్దేశం అయి

వుంటుంది) ఎప్పుడూ నాణ్యత విషయంలో రాజీ పడి దేశానికి అప్రతిష్ఠ తేకూడదనీ వగైరా... వగైరా... ఇవన్నీ వింటుంటే పావుశేరు బియ్యం నానబెట్టి అరిసెలొండి అడిగిన వాళ్లకి లేదనకుండా పెట్టి తను ఊరి నుంచి తిరిగి వచ్చే టప్పటికి నాలుగు రుచికి పెట్టమని కొత్త కోడలికి ఆర్డరేసే ఆరింద అత్తగారు గుర్తుకి వచ్చింది నాకు.


మాలో మేం మాట్లాడుకుంటూ అన్ని ఉప న్యాసాలూ వింటూ కడుపు మండి కామెంట్లు చేసుకుంటున్నా మా గురువు గారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు పక్కనే కూచుని ఉన్నారు. స్టేజీ దిగి ఎప్పుడొచ్చారో మేం గమనించనే లేదు. సకుళా దేవి గారు ఆయన పేరు సూచించ గానే వెంటనే వెళ్లి మళ్లీ స్టేజీ మీద కూర్చున్నారు.

అందరికీ మొమెంటోలు ఇవ్వడం అయిపో యాక మా ఎస్టేట్ తరుపున మా ప్రెసిడెంట్ గారిని రెండు ముక్కలు మాట్లాడమని మళ్లీ సకుళాదేవి అభ్యర్థించింది. ఆయన చాలా క్లుప్తంగా మాటిగా చెప్పాలనుకున్న వన్నీ చెప్పేశారు.

"గౌరవ నీయులైన మంత్రి వర్యులకూ, అతి థులకూ, మా మిత్రులకూ ఉగాది శుభాకాం క్షలు. సురేఖా లిమిటెడ్ బోసుబాబు గారికి అభినందనలు. ఇంత మంది పరిపాలకులు విచ్చేసి వారి ప్రణాళికలనూ, ప్రోత్సాహక కార్యక్ర మాలనూ తెలిపారు. బాంకులు– వారందిస్తున్న సేవలు వివరించారు. కానీ ఈ సమయంలో నాకు తోచినవీ ప్రస్తుతం ఒక ఎంట్రప్రె న్యూరికి కావలసినవీ చెప్పడం నా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాను. ఎటువంటి ప్రకట నలూ ఆర్భాటాలూ లేకుండానే సుమారు పాతిక సంవత్సరాల క్రితం ఎంతో ముందు చూపుతో ఇటువంటి పారిశ్రామిక వాడ సకల సదుపాయాలతో నిర్మించి మాకు నామ మాత్రపు ధరకి సులభ వాయిదాలతో కట్టే వీలుగా ఇచ్చారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు సాంకేతిక నిపుణులకు ఏ తనఖాలూ హామీలూ లేకుండానే తక్కువ వడ్డీ రేట్లతో మార్జిను మనీ కూడా అడగకుండా బాంకులు 5 లక్షల వరకూ రుణా లిచ్చారు. అందులో కొన్ని దెబ్బ తిన్నమాట నిజమే. కానీ సఫలమయి ఖండాతరాలలో కూడా సఫలమైన వారి సంఖ్యేమీ తక్కువ కాదు. (చప్పట్లు). దానికి సురేఖా వారే ఉదాహరణ (మళ్లీ చప్పట్లు). కాబట్టి అందరినీ నే కోరేదేమిటంటే




మళ్లీ అటువంటి వాతావరణం సృష్టించండి. గట్టి నేలలో జాతి మొక్కలు పెరగవు. విద్యా వంతులనూ, సాంకేతిక నిపుణులనూ వృత్తి నిపుణులనూ గుర్తించి గౌరవించండి. వారి సేవలను దేశానికి ఉపయోగ పరచుకోండి. మనకున్నవి మానవ వనరులు. అందునా పది మందికి ఉపయోగ పడే మనుషులను గుర్తిం చడం చాలా అవసరం. అటువంటి వారికి పని చేసుకోగల వసతులూ, విద్యుత్తు, నీరు ఇత్యా దులు కల్పించడం మన ప్రభుత్వాల విద్యుక్త ధర్మం. బాంకులు కూడా గాడిదనూ గుర్రాన్నీ ఒకే రాటకు కట్టేయకుండా, కొలేటరల్ ఉంది కదా అని ప్రజా ధనం దుర్వినియోగం చేయ కుండా ప్రాజెక్టు బలం మీద, వ్యవస్థాపకుని నిజాయితీ, శక్తి సామర్థ్యాలమీదా ఆధార పడి




రుణాలు మంజూరు చేయమని కోరుతు న్నాను. కర్ణుడి చావుకి కారణా లారు అన్నట్లు ఒక ప్రాజెక్టు విజయ వంతం కాక పోవడానికి అనేక కారణా లుండవచ్చు. అవి ఎటువంటివో సమగ్రంగా విచారణ చేయకుండా అన్ని కష్ట నష్టాలకూ వ్యవస్థాపకుడే బాధ్యత వహించ వలసి వస్తుండడంతో చాలా మంది ఔత్సాహి కులు వెనుకంజ వేస్తున్నారు. ఇవన్నీ సరిచేయ గలమనే హామీ మేము మన ప్రభుత్వాల దగ్గర నుంచీ కోరుతున్నాం. సెలవు."

ఆయన మాట్లాడింది ఎవరేనా విన్నారో లేక విననట్లు నటించారో గానీ వేదిక మీద పెద్దలు వాళ్లలో వాళ్లు ఇంకేదో మాట్లాడు కుంటు న్నట్లు చేయడం మొదలు పెట్టారు. మేం మాత్రం మా గురువుగారు మా మనసులోని మాట నిక్కచ్చిగా చెప్పేశారని పొంగి పోయాం. సుధాకరు వోట్ ఆఫ్ థాంక్స్ చెప్పడానికని లేచి చొక్కా దులుపుకొని వేదిక వేపుకి వెళ్లసాగాడు. ఇంతలోకే సకుళ గొంతు మళ్లీ ఖంగు మంది. వందన సమర్పణ చేయ మని సురేఖా లిమిటెడ్ వారి డైరెక్టర్‌ను కోరుతున్నాను. చౌదరి గారు మాట్లో సర్దుకుని వేదిక ఎక్కి ఒక్కో దేవుడినీ ఆవాహన చేస్తూ జోల పాట ఉండే ఫైనాన్స్ అలాంటిది పాడాడు. ఆయన మాటాడు తుండగానే మా వాళ్లు లేచేసి భోజనాల వేపుకి వెళ్లిపోసాగారు. మా గురువుగారు సుధాకర్ నీవు తడుతూ చెబుతున్నారు!

"మేడమ్‌గారూ నేనూ అంటే పెద్ద నేర్చుకో లేంగానీ నీలాటి వాళ్ల కింకా టైముందయ్యా. కోట్లూరికే వస్తాయా? అందిస్తే అల్లుకు పోవాలి! మనకి చవగ్గా ఎంత అనుభవమో చూడు!" ●